క్లుప్తంగా

మోడల్ పాఠశాలలో కొండ చిలువ



మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ పాఠశాలలో కొండచిలువ ప్రత్యక్షమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంజన మాలధారణ ధరించిన భక్తులు సోమవారం పూజలు నిర్వహించుకోని అర్ధరాత్రి సమయంలో నిద్ర చేయాడానికి మోడల్ పాఠశాలలోని ముందు గదికి వెళ్లారు. సమీప అటవీ ప్రాతం నుంచి వచ్చిన సూమారు 15 అడగుల కొండ చిలువ అక్కడికి రావడంతో గుర్తించిన స్వాములు పాఠశాల వాచ్‌మెన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వాచ్‌మెన్ కర్రసాయంతో కొండ చిలువను చంపేశారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో పాఠశాలలోని హాస్టల్ విద్యార్థులు ఇంటికి వెళ్లారు.

అన్నదానం



భూపాలపల్లి అర్బన్: హనుమాన్ మాలదారులకు స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీ భక్తంజనేయస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానంద చారి మాట్లాడుతూ.. హనుమాన్ దీక్ష తీసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. రాజేష్, దామోదర్, సురేష్ శంకర మూర్తి తిరుమల్ రమేష్, సాంబమూర్తి పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

గణపురం: రాష్ట్రంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగులకు అదనంగా నెలకు వెయ్యి రుపాయలను జీతాన్ని పెంచుతూ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ అవరణలో సిబ్బంది ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, సిబ్బంది మార్క రమేష్, జన్ను రాధ, అమృత, వెంకటలక్ష్మీ, వనమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

కండక్టర్ మానవత్వం

భూపాలపల్లి అర్బన్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి ప్రయాణికుడికి అప్పగించి ఆర్టీసీ కండక్టర్ మానవత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. భూపాలపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు హనుమకొండ నుంచి మంచిర్యాలకు వెళ్తుండగా బస్సులో పడిపోయిన సెల్‌ఫోన్‌ను కండక్టర్ రాజయ్య మంచిర్యాల బస్టాండ్‌కు చేరుకున్నాక బస్టాండ్ కంట్రోలర్‌కు అప్పగించారు. అనంతరం అక్కడ ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికురాలికి సెల్‌ఫోన్‌ను అందజేసినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

మొగుళ్లపల్లి: విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని కొర్కిశాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి వీచిన గాలికి గ్రామం పక్కన గల విద్యుత్ వైరు తెగిపడింది. గ్రామానికి చెందిన రైతు ఇంగిలీ వీరన్న రోజులాగే ఉదయం ఎద్దును మేతకు వదిలాడు. ఈ క్రమంలో మెత మేసుకుంటు వెళ్తున్న ఎద్దు తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి షాక్‌కు గురై మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వాపోయాడు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



టేకుమట్ల: నేలవాలిన వరి పంటను పరిశీలిస్తున్న సత్యనారాయణరావు

చిట్యాల: ఇటీవల కురిసిన అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలోకి రైతులు తెచ్చిన ధ్యానాన్ని పరిశీలించి మాట్లాడారు. ఇరవై రోజుల క్రితం రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఇంత వరకు ఎందుకు కొనటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని చల్లగరిగ గ్రామంలో దెబ్బతిన్న వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఒక్కో ఎకరానికి రూ.50 వేలు నష్ట పరిహారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, దబ్బెట అనిల్, బండ శ్రీకాంత్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, నల్ల రాజిరెడ్డి, బుచ్చి రెడ్డి, గుండ చందర్, జయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేటలో ఇటీవల వర్షాలతో దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం సైతం తడిసి రైతులు కంటతడి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్‌పాణి, నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మోతె రాజమౌళి, వంగ ప్రభాకర్, గజి రమేష్, బిక్షపతి, సాయి, సురేష్, యశ్వంత్, రాజు, జంగ మధూకర్, మచ్చ ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

గణపురం: అకాల వర్షాలతో నష్ట పోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని గండ్ర సత్యనారయణ రావు డిమాండ్ చేశారు. మండలంలోని బస్వరాజుపల్లి గ్రామంలో అకాల వర్షాలతో నేల కూలిన వరి, తదితర పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులతో నియోజకవర్గ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, మామిడి పంటలు మొత్తం నేలరాలి రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, దూడపాక శంకర్, జంగిలి సుధాకర్, కట్ల మల్లయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ వేణుచందర్

టేకుమట్ల(రేగొండ): గ్రామాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సీఐ వేణుచందర్ అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని దమ్మన్నపేటలో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల వల్ల గ్రామస్తులు ధైర్యంగా ఉండవచ్చని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామాల్లోని కూడలీలలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడితే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. అలాగే వ్యాపారులు వ్యాపార సముదాయాలలో కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలకు తావులేకుండా ఉండవచ్చని అన్నారు. దుకాణాల్లో ఎప్పుడైనా చోరీ జరిగితే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. త్వరలోనే మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీల్లో అందరి సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, నేర రహిత మండలంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ, వ్యాపారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

పలిమెల: అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై అరుణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడే మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, ఇందుకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టుల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలన్నారు. పోలీసులకు సమాచారం అందించకుండా కొత్తవారికి ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులను క్షోభకు గురిచేస్తే చర్యలు



కాటారం: మాట్లాడుతున్న ఎంపీపీ సమ్మయ్య



భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ

కాటారం: జన్మనిచ్చి ప్రయోజకులుగా చేసిన తల్లిదండ్రులను క్షోభకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007పై కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ శంకర్‌నాయక్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం చట్టంలో పేర్కొనబడిన అంశాలను అధికారులు, ప్రజాప్రతినిధులకు ఈ అవగాహన సదస్సులో పలు శాఖల అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధుల పేరిట వదిలించుకోవాలని పలువురు అనుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్ని జన్మలెత్తిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది అని అలాంటి తల్లిదండ్రులను ప్రస్తుత కాలంలో శారీరక, మానసిక క్షోభకు గురి చేయడం సభ్యసమాజం తలదించుకోవడమే అని పేర్కొన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోకుండా హింసకు గురిచేసే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్సైని కోరారు. తల్లిదండ్రుల బాగోగులు చూడని కొడుకులు, కూతుళ్ల పేర్లపై ఉన్న ఆస్తులను తిరిగి వారి తల్లిదండ్రుల పేరుమీదుగానే నమోదు చేయాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంక్షేమ చట్టాలు, వారి ప్రాధాన్యతపై గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, తహసీల్దార్ జీవాకర్‌రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, సీడీపీఓ రాధిక, డీసీపీఓ వెంకటస్వామి, సూపర్‌వైజర్లు అరుణ, వీణ, ఏపీఎం లవకుమార్, పలు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: సమాజంలో వయోవృద్ధులు నిరాధరణకు గురికాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎంపీపీ లావణ్య అన్నారు. భూపాలపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వయోవృద్ధుల సంక్షేమం, చట్టాల అమలుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు వృద్ధులతో మమేకమై వారి పోషణ జీవనశైలిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనిల్ కుమార్, ఎస్సై స్వప్న కుమారి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సభ్యులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన కూచన సుగణమ్మ, సతీష్, గణేష్‌లు పలు కారణాలతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబానికి మంగళవారం జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఐలి మారుతి, కట్ల జగన్, పోశాల రాంబాబు, కొత్తపల్లి రాజు, అశోక్, అనిల్, సంపత్, రాకేష్, బాలకృష్ణ, సంతు, నీరజ్ సాకేత్, వార్డు సభ్యులు సయ్యద్‌గాలీఫ్, గుండెకారి గణేష్, తదితరులు ఉన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన వీణవంక గణేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పూర్ణచందర్‌రావు, జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం మహేందర్, నాయకులు పిట్ట సురేష్, కట్కూరి నరేందర్, పక్రుద్దీన్, యూత్ మండల అధ్యక్షుడు తోటం నవీన్ ఉన్నారు.

నిధుల మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న మంత్రి మధు

కాటారం: కాటారంలో రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడంపై అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు మంత్రి మధు, నాయకులు ఇసునం మహేందర్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ప్రాంత వాసులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల ఆంకాక్షకు అనుగుణంగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం హర్షనీయం అని తెలిపారు. ఈ ప్రాంత దళిత, బడుగుబలహీన వర్గాలు, అంబేడ్కర్ వాదుల పక్షాన శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

అధ్యాపకుల జీవితాల్లో వెలుగులు



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

కాటారం: కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరణ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులు కళాశాల ఆవరణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్, ప్రభుత్వ నిర్ణయంతో కాంట్రాక్ట్ అధ్యాపకుల జీవితాల్లో వెలుగులు నిండుకుంటున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తెలంగాణ పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు భూక్య ప్రకాశ్, భూక్య గణపతి, అర్చన, కిరణ్‌భాస్కర్, రజిత తదితరులు పాల్గొన్నారు.

రాజునాయక్ మృతిపై విచారణ



అధికారులను విచారిస్తున్న వెంకన్న

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన రాజునాయక్ మృతిపై గిరిజన శాఖకు చెందిన డీటీడీఓ దొంతుబోయిన వెంకన్న మంగళవారం విచారణ చేపట్టారు. రాజునాయక్ ఏప్రిల్ 6న గుండెపోటుతో మృతి చెందగా అటవీశాఖ అధికారుల వేధింపుల వల్లే మృతి చెందడాని గిరిజన సంఘాల నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు. దీంతో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరిత, అటవీశాఖ రేంజర్ కిరణ్‌కుమార్, డిప్యూటీ రేంజర్ కొమురయ్య, సెక్షన్ అధికారి ఇంతియాజ్, బీట్ అధికారి వనజలను వెంకన్న విచారించి, వివరాలు సేకరించారు. అనంతరం రాజునాయక్ భూమికి సంబందించిన హద్దులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పూల్ సింగ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య నాయక్, రమేష్ నాయక్, మోహన్ నాయక్, కృష్ణ నాయక్, కిషన్, రాజు నాయక్ ఉన్నారు.

నివాళి



నివాళులర్పిస్తున్న మధు

మహదేవపూర్: మండలంలోని బెగుళూర్ మాజీ సర్పంచ్ ఆకుల నారాయణ మృతి చెందాడు. దీంతో మృతదేహానికి పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా యువనాయకుడు రాకేష్ ఉన్నారు.

రాజ్యాంగాన్ని పంపిణీ చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: దేశంలో ఉన్న ప్రతీ ఇంటికి భారత రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ) జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ కోరారు. ఈ మేరకు డీఎస్‌పీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ మహేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగమన్నారు. ప్రజలందరికీ భారత రాజ్యాంగా గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ నాయకులు రవీందర్, కండె రవి పుల్ల అశోక్, రాజ్ కుమార్, లక్ష్మణ్, జితేందర్, శ్యామ్ ,ప్రవీణ్, మహర్షి, స్వామి, నరసింహ, ఓంకార్, తిరుపతి అశోక్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

గణపురం: మండలంలోని పరుశరాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారయణ రావు మంగళవారం హాజరయ్యారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపసర్పంచ్ ఉడుత రవీందర్, నాయకులు సమ్మిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ముగిసిన 'కంటి వెలుగు'

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం మండల వ్యాప్తంగా ముగిసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ మంగళవారం నాగరాణి తెలిపారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలు, టేకుమట్ల మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీల్లో 66 రోజుల్లో 29,242 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో రీడింగ్ గ్లాసులు 5,067, ప్రెస్క్రిప్షన్(ఆర్డర్ గ్లాస్) గ్లాసులు 4,257 ఇవ్వడమైందన్నారు. 1,642 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు, వైద్యసిబ్బందికి డాక్టర్ నాగరాణి కృతజ్ఞతలు తెలిపారు.

వినతిపత్రం అందజేత



ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామంలో బొగ్గు సేకరణ పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డికి క్యాంపు కార్యాలయంలో తాడిచర్ల గ్రామస్తులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 18, 19, 20న తాడిచర్లలో గ్రామదేవతల ప్రతిష్ఠాపన(బొడ్రాయి) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కార్యక్రమ నిర్వహణ నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలియజేశారు. దీంతో ప్రభాకర్ రెడ్డి ఏఎమ్మార్ కంపెనీ యాజమన్యం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆర్థిక సాయం ఇవ్వడానికి ముందుకు వచ్చిన కంపెనీ ఎండీ మహేష్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రాజు, ప్రభాకర్‌రెడ్డిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు రమేష్, అక్కపాక సమ్మయ్య, ఇందారపు చంద్రయ్య, ఎండీ అజ్మత్ అలీ, రామిడి గట్టయ్య, కేసారపు చంద్రయ్య, ఆర్ని సత్యనారయణ, రావుల అంజనేయులు, బొబ్బిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



మొగుళ్లపల్లి: జెడ్పీ సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



పలిమెల: సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న ఎంపీపీ బుచ్చక్క



టేకుమట్లలో..



రేగొండలో..

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 5వ రోజుకు చేరింది. సమ్మెకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు.

- సాక్షి నెట్‌వర్క్



కాటారం: సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



మల్హర్: నిరసన తెలుపుతున్న కార్యదర్శులు



మహాముత్తారం: మద్దతు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

భూపాలపల్లి అర్బన్: రాష్ట్రంలోని దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాచపల్లి భద్రయ్య, జగ్గం కుమారస్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో మంగళవారం డీహెచ్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు నేరెళ్ల జోసెఫ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా భద్రయ్య, కుమారస్వామిలు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే వర్తింపచేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్లీనరీ సమయంలో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని, ఒక్కొక్కరి వద్ద మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీహెచ్ పీఎస్ జిల్లా నాయకులు శంకర్, మరాఠీ కాంతారావు, సంధ్య, రవికాంత్, నర్సింగ్, బవుత్ చిరణ్ పాల్గొన్నారు.